కరెంట్ తీగలు తగిలి గడ్డిలారీ దగ్ధం

కుప్పంరూరల్, జనవరి 29 ప్రభాతవార్త ఎండుగడ్డి లోడ్డుతో వస్తున్న ఓ లారీకి విద్యుత్ తీగలు తగలడంలో లారీ దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు నుంచి ఎండు గడ్డి (కసువు)లోడ్డుతో లారీ వసనాడు - అత్తూరు మార్గంలో వచ్చింది. అయితే గడ్డి లోడ్డుకు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు ఫైర్ అధికారులకు సమాచారం అందించగా ఫైర్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆదేశాలతో సిబ్బంది మంటలు ఆదుపు చేశారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నేడు 3వ విడత జగనన్న తోడు

- జిల్లాలో 9,477 మందికి రూ.9.47 కోట్లు లబ్ధి

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:
3వ విడత జగనన్న చేదోడు కార్యక్రమంను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా వినుకొండ నుండి బటన్ నొక్కి ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా అర్హత కల్గిన రజక, టైలర్లు, నాయిబ్రాహ్మణులకు ఒకొక్కరికి 10 వేల రూపాయలు జమ చేయనున్నారు. ఇందకు సంబంధించి జిల్లా స్థాయి కార్యక్రమం సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వర్చువల్ విధానంలో జరుగనుంది. ఈ కార్యక్రమంకు డిప్యుటీ సిఎం నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, రాజంపేట, చిత్తూరు ఎంపీలు మిధున్‌రెడ్డి, రెడ్డప్పలు, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు హాజరు కానున్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 6,515 మంది టైలర్లకు 651.50 లక్షల రూపాయలు, 1,753 మంది రజకులకు 175.30 లక్షల రూపాయలు, 1,209 మంది నాయి బ్రాహ్మణులకు 120.90 లక్షల రూపాయలు లబ్ధి చేకూరనుంది.

జగన్ పాలనలో మహిళలకు భద్రత లేదు

తెలుగుదేశం అధికారంలో రాగానే ధరలు కట్టడి చేస్తాం!! : పాదయాత్రలో నారా లోకేష్

మోటార్లతో రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తారా..? - జగన్‌రెడ్డిని ఇంటికి పంపుదాం.. కలసిరండి

శాంతిపురంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న నారా లోకేష్, గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

శాంతిపురం, జనవరి 29 ప్రభాతవార్త
సిఎం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని మహిళలకు భద్రత లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్రను నారా లోకేష్ శాంతిపురం మండలంలో నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో జరిగిన మహిళల సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో 900మంది మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని దిశ చట్టం ఎక్కడుందని ప్రశ్నించారు. ఈచట్టంతో 21రోజుల్లోనే శిక్ష పడేలా చేస్తామన్న జగన్‌రెడ్డి ఎంతమందికి శిక్ష వేయించారో చెప్పాలని ప్రశ్నించారు. మహిళా మంత్రి రోజా మహిళలకు క్షమాపణలు చెప్పాలన్నారు. తనకు గాజులు, చీరలు పంపుతానన్న మంత్రికి వాటి విలువ తెలుసా అని ప్రశ్నించారు. అధికారంలో రాగానే మద్యనిషేధం అన్న సిఎం జగన్‌రెడ్డి సొంత బ్రాండ్లను అమ్ముతున్నారని విమర్శించారు.45 ఏళ్ల మహిళలకు పెన్షన్ అంటూ మోసంగించారన్నారు. ఎన్నికల ప్రచారంలో పెంచుకుంటూ పోతానన్న సిఎం జగన్‌రెడ్డి అన్నింటి ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేశారు. రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తూ వారి మెడకు ఉరితాడు బిగిస్తున్నారని విమర్శించారు. కాగా పలువురు రైతులు ఉపాధిహామీ పనులను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయా లని పలువురు రైతులు కోరారు. సిఎం జగన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రతి ఒక ఓటూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. కాగా కుప్పం నియోజకవర్గంలో మహిళలపై వాలంటీర్లు అత్యాచారాలకు పాల్పడుతున్నట్లు మహిళలు నారా లోకేష్‌కు వివరించారు. అలాగే తెలుగుదేశం పార్టీవారికి పెన్షన్లు కట్ చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా నేతలు అనసూయ, చంద్రకళ, సుగుణమ్మతోపాటు నేతలు గౌనివారి శ్రీనివాసులు, పిఎస్ మని రత్నం, సత్యేంద్రశేఖర్, విశ్వనాథనాయుడు, జని, ఉదయ్‌కుమార్, రమేష్, కేశవులు, రామకృష్ణ, నాగభూషణంరెడ్డి, జయరాంరెడ్డి, నాగభూషణం, మణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

యువగళం ప్రజాగళ ం
తాను చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళమని నారా లోకేష్ పేర్కొన్నారు. శాంతిపురంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎదురు మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టడమే సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందన్నారు. తప్పుడు కేసులకు భయపడక యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాగా నారా లోకేష్‌ను శాంతిపురంలో కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించారు. ప్రజలతో మమేకంలో భాగంగా నారా లోకేష్ టీ దుకాణాల వద్ద ఆగి టీ తాగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చాక రైతుల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తామని నారా లోకేష్ ప్రకటించారు. గుండిశెట్టిపల్లి వద్ద పాడి రైతులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పశువుల కొనుగోలుకు 50శాతం, ఎస్సీలకు 70శాతం ఇచ్చేవారమన్నారు. అలాగే దాణా కూడా రాయితీతో అందించామన్నారు. నేడు రైతులకు రాయితీలు లేవన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, సర్పంచ్ పుష్ప మంజునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా ఆదివారం లోకేష్ పాదయాత్ర పెద్ద బొమ్మనపల్లి క్రాస్, శాంతిపురం, బడుగుమాకులపల్లి, మఠం , గుండిశెట్టిపల్లి, కూతేగానిపల్లి, నాయనపల్లి మీదుగా సాగింది. అడుగడుగునా లోకేష్‌కు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పలుచోట్ల చిన్నారులను లోకేష్ ఎత్తుకున్నారు.

ఆగని గజరాజుల దాడులు

ఆందోళనలో రైతులు..
పట్టించుకోని అటవీశాఖ అధికారులు

ఏనుగుల దాడిలో ధ్వంసమైన టమోటా పంటను చూపుతున్న రైతు, ఆవుల షేడ్డు గోడను కూల్చేసిన దృశ్యం

గంగవరం, జనవరి 29, ప్రభాతవార్త
మండలంలో పంట పొలాలపై గత మూడు రోజులుగా గజరాజులు భీభత్సం సృష్టించి లక్షల్లో పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్న దాడులను అరికట్టి రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవల్సిన అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ పంట పొలాలపై ఏనుగులు దాడులు చేశాయని పలమనేరు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే మీ పొలం మా రేంజ్ పరిధిలోనికి రాదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,అదే వన్య మృగాలను వేటాడుతున్నారని చెప్పితే మాత్రం తమ పరిధి కాకపోయినా క్షణాల్లో వాలిపోతూ వేటగాళ్ళను అదుపులోకి తీసుకొని వారిని బెదిరించి వారి వద్ద నుండి భారీగా వసూళ్ళు చేసుకొని తమ జేబులు నింపుకుంటున్నారని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.కొందరు అటవీశాఖ అధికారులు రైతుల పరిహారం కంటే తమ జేబులు నింపుకోవడమే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం వెకువ జామున మండలంలోని కల్లుపల్లె గ్రామ సమీపంలోని అడవి మిట్ట చేను ప్రాంతంలో రెండు ఏనుగులు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు చెందిన టమోటా పంటను,మరో రైతుకు చెందిన మామిడి,ఆవుల షేడ్డును ధ్వంసం చేయడంతో సుమారు రూ.లక్ష ఆస్థి నష్టం జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుకాలం కష్టించి పండించిన పంటలను ఏనుగుల ధ్వంసం చేయడంతో ఆర్థికంగా చితికిపోతున్నామన్నారు.ఏ పంటలు వేసిన ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయని,వ్యవసాయం చేయాలంటేనే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై వివరణ కొరకు పలమనేరు అటవీశాఖ అధికారి నయీమ్ అలీకి ప్రభాతవార్త ఫోన్ చేయగా ఆయన స్పందింక పోవడం గమనార్హం.ప్రభుత్వం ప్రకటిస్తున్న నష్ట పరిహారం కూడా చాలా స్వల్పంగా ఉందన్నారు.ఇప్పటికైన అటవీశాఖ ఉన్నతాధికారులు అధికారులు స్పందించి ఏనుగుల దాడులను అరికట్టి రైతులను ఆదుకోవాలన్నారు.

భర్త వేధింపులతో
భార్య ఆత్మహత్య

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:
భర్త వేధింపులు తాళలేక చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ భార్య ఆత్మహత్య చేసుకొంది. మణిమేఘల(28), మోహన్‌కుమార్(37) లు భార్యభర్తలు. వీరు రామ్‌నగర్‌కాలనీ ఎఫ్‌క్రాస్‌లో నివాసం వుంటు న్నారు. వీరిని ప్రేమ వివాహనం మణిమేఘల ఎస్సీ కాగా మోహన్ కుమార్ బలిజ కులానికి చెందిన వ్యక్తి. 11 సంవత్సరాల క్రితం వీరు ప్రేమ వివాహం చేసుకొని కొన్నాళ్ళ పాటు కాపురం సజావుగా చేశారు. ఈ మధ్యలో కొత్త ఇంటి నిర్మాణం చేపట్టడంతో మోహన్‌కుమార్ అప్పుల పాలయ్యాడు. అప్పుల పాలైన మోహన్ మణిమేఘలను పుట్టింటికి వెళ్ళి కట్నం తీసుకురావాల్సిందిగా వేధించేవాడు. ఈ క్రమంలో భర్త వేధింపులకు విసిగిన మణిమేఘల మిట్టూరులోని ఓ కాల్ సెంటర్‌లో ఉద్యోగం కోసం దర ఖాస్తు చేసుకొంది. ఈ విషయ తెలిసిన భర్త మోహన్‌కుమార్ ఉద్యోగంకు వెళ్ళ వద్దని చెప్పడంతో ఇద్దరి మధ్య శనివారం రాత్రి ఘర్షణ జరిగింది. ఆపై మణి మేఘల బెడ్‌రూమ్‌కి వెళ్ళి ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ఈ మేరకు టుటౌన్ ఎస్‌ఐ మల్లికార్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోకేష్ "యువగళం"తో
జిల్లాలో ఎన్నికల వేడి షురూ!

-యువత, రైతుల నుంచి అనూహ్యస్పందన

ప్రభాతవార్త-తిరుపతి:
రాష్ట్రంలోని అధికార వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ,అధికార పార్టీ నాయకుల పనితీరును విమర్శిస్తూ ప్రజలకు చేరవకావడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారాలోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్రతో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఎన్నికల వేడి ఆరంభమైందా!అనేలా ప్రజల్లో చర్చ మొదలైంది. రాజకీయంగా తన ఉనికిని చాటుకునేలా ఎమ్మెల్సీగా లోకేష్‌కు 400 రోజులు 4వేల కిలోమీటర్లు యువగళం బ్రాండ్‌గా మారుతుందనే హాట్‌టాపిక్ సామాన్యజనంలోనేగాక టిడిపి వర్గాల్లోనూ సాగుతోంది. ఈనెల 27న కుప్పం నియోజకవర్గంలో మొదలైన పాదయాత్ర మూడురోజులు ఆ నియోజకవర్గంలోనే పలు మండలాలు,గ్రామాల్లో సాగింది. మహిళలు, యువత, రైతులు తమతమ గోడు పాదయాత్రలో లోకేష్‌కు వినిపించడం మరో ప్రత్యేకతగా చెబుతున్నారు. వైసిపి లోపాలను, మోసాలను ఎండగడుతూ యువనేత కూడా ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించేలా యాత్ర చేపట్టారని పార్టీ వర్గాల విశ్వాసం. తాజాగా ఆదివారం లోకేష్ పర్యటన కుప్పం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు,యువత మరింతగా పాల్గొని తమ సంఘీభావం వ్యక్తం చేయడం పార్టీలో కొత్తజోష్‌కు కారణమైందని అంటున్నారు. అధికార పార్టీ నేతలు జిల్లాలో ఎక్కడా ఎలాంటి విమర్శలు చేయకపోవడంతో యువగళం విజయవంతంగా సాగుతుండటం పార్టీ శ్రేణులనేగాక ప్రజలను కూడా ఎన్నికలకు సన్నద్ధం చేసేలా ఉంది. ఇప్పటికే అధికార

వైసిపి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు గడపగడపకు కార్యక్రమం పేరుతో ఇంటింటికెళ్ళి ప్రజలను కలసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలుచేస్తున్న సంక్షమపథకాలు గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్న విషయం విదితమే. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్రంలో బాదుడేబాదుడు ,ఇదేంఖర్మరాష్ట్రానికి పేరుతో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆదివారం రాత్రికి లోకేష్ పాదయాత్ర కుప్పంనియోజకవర్గంలో విజయవంతంగా ముగిసి, సోమవారం ఉదయానికి పలమనేరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తోంది. మూడురోజులు ఈ నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో సాగనుంది. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ మంత్రి అమరనాథరెడ్డితో బాటు చిత్తూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జి పులివర్తినాని మరింత అండగా ఉంటూ పాదయాత్రకు జోష్ తీసుకువచ్చేలా పార్టీ శ్రేణులను నడిపిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పలు నియోజకవర్గాల్లో తెలుగుదేశంకు బలమైన ఓటుబ్యాంకు, అభిమానులు, కార్యకర్తలు బలం ఎక్కువగా ఉన్నా స్థానిక నాయకుల్లో అనైక్యత కొట్టొచ్చినట్లు ప్రస్పుటమవుతోంది. లోకేష్ పాదయాత్రలో లోపాలను సరిదిద్దుకుని, పార్టీ వర్గాలకు దిశానిర్దేశం చేస్తే తప్ప కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేయడం క్లిష్టమేననేది పార్టీ వర్గాలు అంచనా.

డిపిపి వైభవంగా భజనమండళ్ళ శోభాయాత్ర

తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:
టిటిడి డిపిపి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పలురాష్ట్రాల భజనమండళ్ళతో శోభాయాత్ర వేడుకగా జరిగింది. తిరుపత గోవిందరాజస్వామి ఆలయం వద్ద నుండి గోవిందరాజస్వామి సత్రాల వరకు శోభాయాత్ర సాగింది. డిపిపి సభ్యులు, స్వాములు, భజనమండళ్ళ కళకారులు పాల్గొన్నారు.

స్పందనకు స్పందించని రెవెన్యూ!

తిరుపతి రూరల్ మండలంలో కబ్జా కోరల్లో కోట్లు విలువైన ప్రభుత్వ భూమి 4లో

ఉష్ణోగ్రతలు
29/1/2023

- తిరుపతి 31డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 31 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 32 డిగ్రీలు

బంగారం ధరలు
29/1/2023

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5, 350
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,837

కోడిగ్రుడ్డు ధరలు
29/1/2023

కోడిగ్రుడ్డు :రూ.6.00
1 డజను: రూ.72.00

వైసీపీ పాలనలో
విద్యకు అధిక ప్రాధాన్యత

ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

నాయుడుపేట, జనవరి 29 ప్రభాతవార్త
పేదరికం పోయి సమానత్వం రావాలంటే విద్యతోనే సాధ్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. ఆదివారం నాయుడుపేట మండలం పూడేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిలు హాజరయ్యారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎడారిలా మారిందని చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి హామీలిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి ఒక్కటి అమలు చేశారని గుర్తు చేశారు. మాజీమంత్రులు అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడుతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పోలీసులపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రైతులు, ప్రజలు, విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 110 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

శివయ్య సన్నిధిలో భక్తులు కిటకిట

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధి ఆదివారం ఉదయం నుంచి కల్కిదర్శనానికి వచ్చిన భక్తులతో కిట కిట లాడింది. అధికారులు ఆదివారం సాయంత్రం అందించిన సమాచారం మేరకు 30వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం అందించారు. రాహుకేతుదోష నివారణ పూజలు కూడా గణనీయంగా జరిగాయి. సుమారు 5వేలు మంది దర్శించుకున్నారు.ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఆదివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 30 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే ఐదువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 81 అభిషేకాలు,30 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు.శనిశ్వరాభిషేకాలు 06 జరిపించుకున్నట్లు ప్రకటించారు.శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు.ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్న వారు విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు.వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటు చేసుకుంది. గతంలో ఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు.అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 3721 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 17 వేలు దాటాయి.

మార్చి నెలాఖరు నాటికి
పక్కాగా నిధులు ఖర్చు

ప్రోటోకాల్ పాటింపు తప్పనిసరి
జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఛైర్మన్ శ్రీనివాసులు

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:
2022-23 ఆర్థిక సంవత్సరానికి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులను మార్చి నెలాఖరులోపు పూర్తి చేయాలని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశభవనంలో ఆదివారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన 1,2,4,7 జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సబంధించి సవరించిన బడ్జెట్ అంచనా, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలను సభ్యులు ఆమోదించారు. అలాగే ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, డిఆర్‌డిఎ, డ్వామా, పౌరసరఫరాల శాఖ తదితర శాఖలపై సమీక్షించారు. జిల్లాలో నిర్మాణ దశలో వున్న గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల పనులను వేగవంతం చేయాలని ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఇ మాట్లాడుతూ 15 సచివాలయాల నిర్మాణాలకు సంబంధించి కోర్టు వివాదం వుండటంతో ఇవి ప్రారంభించలేదని, మిగిలిన సచివాలయ నిర్మాణాల పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే 24 వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు ప్రారంభించాల్సి వుందని, ఇందులో 474 భవనాలు పూర్తి అయ్యాయని, మిగిలిన నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే జలమిషన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీటిని అందించడానికి చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ పిడి నాగజ్యోతి, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, జడ్పీటిసీలు ఉదయకుమార్, కేశవులు, రెడ్డిశ్వర్‌రెడ్డి, సుమన్‌కుమార్, నితిన్‌రాఘవ్, ఢిల్లీరాణి, బాబు, సుకుమార్, ప్రమీలమ్మ, దామోదర్‌రాజు, శ్రీనివాసులు, పార్వతి, దీప, అర్చన, మల్లిక, కుసుమకుమారి, సుచిత్ర, సుష్మకీర్తిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అస్వస్థత

-పందిళ్ళపల్లిలో వైద్యశిబిరం

చౌడేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త

ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థులు గత 4రోజులుగా అస్వస్థతకు గురికావడంతో గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసారు. విద్యార్థుల తల్లిదండ్రుల కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన విద్యార్థులు వినయ్(10). యశ్వసిని(9), నందిని(7), కళ్యాణ్(10), వెన్నెల(9), అనుష్క(12)తదితరులు వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఈక్రమంలో గత 4రోజుల నుంచి వారు అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం చౌడేపల్లి, పుంగనూరు, మద నపల్లిల్లోచికిత్స చేయించారు. ఇంటికి తీసుకొచ్చి నప్పటికీప్రయోజనంలేకపోవడంతో తల్లిదండ్రుల్లో ఒకరైన సుబ్రమణ్యం స్థానికవైద్యాధికారి పవన్‌కు సమాచారమిచ్చాడు. వెంటనే స్పందించిన ఆయన గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసారు. విద్యార్థులతోపాటు పిల్లలందరికీ వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసారు. పాఠ శాల మధ్యాహ్న భోజనంలో నాణ్యతలోపించడం వల్లనే విద్యార్థులకు అస్వస్థత చోటు చేసుకొందని విద్యార్థుల తల్లిదండ్రులలంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలుతీసుకోవాలని వారు కోరుతున్నారు. సిహెచ్‌ఓ లిఖిత, ఎఎన్‌ఎంగీత,ఆశాకార్యకర్తలుసుజాత,నాగమ్మలుశిబిరంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ వాహన డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర నాయకుల హామి

చిత్తూరురూరల్, జనవరి 29 ప్రభాతవార్త:

ప్రభుత్వ వాహన డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ వాహన డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు హామి ఇచ్చారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘ చిత్తూరు జిల్లా సర్వసభ్య సమావేశం ఆ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు పన్నీర్ సెల్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావులు, ట్రెజర్ చిరంజీవి, ఉపాధ్యక్షుడు రమేష్‌లు డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ప్రస్తావించారు. అలాగే డ్రైవర్లకు ఇంటిస్థలం, డ్రైవర్లను ఇబ్బంది కలిగించే జీవో నెం. 5 రద్దు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కలసికట్టుగా జిల్లా అధ్యక్షుడితో కలసి కృషి చేయాలని సూచించారు. అలాగే జిల్లా అధ్యక్షుడు పన్నీర్ సెల్వం మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం రాష్ట్ర నాయకులను పూలమాల, దుశ్శాలువతో కమిటీ సభ్యులతో కలసి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పన్నీర్ సెల్వంతో పాటు గౌరవాధ్యక్షుడు షణ్ముగం, ముఖ్యసలహాదారుడు రామన్న, ఉపాధ్యక్షుడు అన్నామలై, జనరల్ సెక్రటరీ రోషన్‌భాష, స్టేట్‌మెంబర్ సురేష్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధరం, డిఆర్‌డిఏ హరి, జ్యుడిషియల్ ప్రకాష్, హౌసింగ్ జయరాం, వివిధ శాఖల్లోని వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

డిఆర్‌డిఏ పిడి డిఎంకె తులసీని సన్మానించిన జడ్పీ ఛైర్మన్

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:

న్యూఢిల్లీలోని స్కోచ్ సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పనితీరును గుర్తించి రజత పతకం అందజేయడంతో ఆదివారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు డిఆర్‌డిఏ పిడి డిఎంకె తులసీని సన్మానించారు. స్కోచ్ సంస్థ డిఆర్‌డిఏ పరిధిలో నిర్వమిస్తున్న మహిళ నవోదయం, మహిళా డైరీ, ఉపాధి కల్పనా మిషన్ పథకాల పనితీరును గుర్తించి ఇటీవల దేశ స్థాయిలో చిత్తూరు జిల్లాకు రజక పతకం అందజేసింది. ఈ పతకంను న్యూఢిల్లీలో డిఆర్‌డిఏ పిడి డిఎంకె తులసీ హాజరై స్కోచ్ ప్రతినిధుల నుండి అందుకొన్నారు. స్కోచ్ సంస్థ నుండి అవార్డును అందుకొన్న డిఆర్‌డిఏ పిడి డిఎంకె తులసీను జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డిలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జడ్పీటిసీలు పాల్గొన్నారు.

డెంగ్యూ కట్టడికి పక్కాగా చర్యలు

- మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలో డెంగ్యూ జ్వరాల కట్టడికి పక్కా చర్యలు చేపట్టాలని కమీషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగ అధికారులను ఆదేశించారు. చిత్తూరు టివి నాయుడు వీధిలో 8 సంవత్సరాల ఓ బాలుడికి డెంగ్యూ జ్వరం సోకడంతో ఆదివారం కమీషనర్ ఆ గృహంకు వెళ్ళి పరిశీలించారు. గృహంలో దోమ లార్వాలను గుర్తించి కమీషనర్ నాశనం చేయించి దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఇంటి యాజమానులు, స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజారోగ్య విభాగ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో డెంగ్యూ జ్వరాల నియంత్రణకు క్షేత్ర స్థాయి చర్యలు చేపట్టాలన్నారు.శానిటరీ ఇన్స్‌పెక్టర్లు చిన్నయ్య, నరసింహులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

కుప్పంరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

రథసప్తమి సందర్భంగా కమతమూరులో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి అధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో సభ్యులు కృష్ణ, నాగరాజు, మంజునాథ్‌శెట్టి, శివ, శరవణ, రాధ పాల్గొన్నారు.

అంతర్జాతీయ జూనియర్ కరాటే విజేతగా హేత్విక్ రాజ్

కుప్పంరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

అంతర్జాతీయ జూనియర్ కరాటే 2022-23 పోటీల్లో స్థానిక ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న హేత్విక్ రాజ్ విజేతగా నిలిచారని కరస్పాండెంట్ శశికళ తెలిపారు. తమిళనాడులోని వేలూరులో జరిగిన ఆలిండియా కరాటే టోర్నమెంట్‌లో హేత్విక్ రాజ్‌కు మొదటి బహుమతి రాగా 6వ తరగతి విద్యార్థి గుణశేఖర్ మూడో స్థానంలో నిలిచారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు, కరాటే మాస్టర్ రాజును పాఠశాల ఛైర్మన్ డా॥ రూప్‌కుమార్, హెచ్‌ఎం పురుషోత్తం ఆచారి అభినందించారు.

వనదుర్గాపురంలో ఇసుక లూఠీ

- అధికారుల సహకారంతో తమిళనాడుకు అక్రమ ఇసుక రవాణా

పాలసముద్రం, జనవరి 29 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలం వనదుర్గాపురం గ్రామ పంచాయతీ పరిధిలో అనునిత్యం ఇసుక లూఠీ జరుగుతుంది. తమిళనాడుకు చెందిన కొంతమంది ట్రాక్టర్ యాజమానులకు మండల అధికారులు సహకరిస్తుండటంతో ఇక్కడి నుండి వారు యధేచ్ఛగా ఇసుకను అక్రమంగా తమిళనాడుకు తరలించి భారీగా డబ్బులు ఆర్జిస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోతుంది. అధికారులకు ఫిర్యాదు చేసిన రెండు మూడు రోజుల పాటు ఇసుక అక్రమ రవాణా దారులు తమ కార్యక్రమాలను ఆగి స్తబ్దుగా వుంటారు. మళ్ళీ యధావిధిగా వనదుర్గాపురం నుండి ఇసుక అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తుంటారు. గత నెల రోజుల క్రితం వనదుర్గాపురం ఎర్రకాలువలో వున్న ఇసుక నిల్వలు ప్రస్తుతం కన్పించని పరిస్థితి నెలకొంది. రాత్రికి రాత్రే ఎర్రకాలువ నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని తమిళనాడుకు అక్రమ ఇసుక రవాణా దారులు తరలిస్తున్నారు. తమిళనాడులో ట్రాక్టర్ ఇసుక రూ.5 నుండి రూ.7 వేల రూపాయల వరకు డిమాండ్ వుండటంతో ఇసుక స్మగ్లర్లు దీనిపై దృష్టి కేంద్రీకరించారు. రాత్రి సమయాల్లో రోజుకు నాలుగు ట్రాక్టర్ల ఇసుకను తమిళనాడుకు అక్రమంగా తరిలిస్తే వారికి 20 వేల రూపాయల వరకు గిట్టుబాటు అవుతుండటంతో యదేచ్ఛగా ఈ పనిని చేస్తున్నారు. స్థానిక సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక అధికారులు ఇసుక అక్రమ రవాణా దారులకు మద్దతు ఇస్తుండటం దీనికి మండల స్థాయి అధికారుల ఆశీస్సులు సైతం వుండటంతో ఈ వ్యవహారంపై డివిజన్ స్థాయిలో డిఎస్పీ, ఆర్డీఓలు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సి వుంది.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఎన్ఎంఎంఎస్ మాదిరి ప్రవేశ పరీక్షకు అపూర్వ స్పందన

చిత్తూరురూరల్, జనవరి 29 ప్రభాతవార్త:

పట్టణంలోని పిసిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) మాదిరి ప్రవేశ పరీక్షకు అపూర్వ స్పందన లభించినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నరోత్తమరెడ్డి తెలిపారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగిన పరీక్షలకు 250మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారన్నారు. విద్యార్థులకు 180 ప్రశ్నలు గల ప్రశ్నాపత్రం, ఓఎంఆర్ షీట్స్ ఉచితంగా అందజేసామని తెలిపారు. అలాగే జిల్లాలో కుప్పం, వికోట, పలమనేరు, కాణిపాకం, గంగాధరనెల్లూరు, కార్వేటినగరం, పుత్తూరు, నగరి, పాకాల, సదుం, కలకడ, పీలేరు, పుంగనూరు, చౌడేపల్లి పాఠశాలలో నిర్వహించిన పరీక్షలకు 3000మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ల సంఘ జిల్లా అధ్యక్షుడు హేమాద్రి, మహిళా అధ్యక్షురాలు పుష్ప, కోశాధికారి ఉదయ్‌కుమార్, దేవరాజులు, యుగంధరరెడ్డి, దామోదర నాయుడు, ప్రసాద్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ తరహా పరీక్షలు



పలమనేరు,జనవరి 29,ప్రభాతవార్త:

స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ తరహా పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా అసోసియేషన్ ద్వారా ప్రభుత్వం పాఠశాలలోని అధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ తరహా పరీక్షలను నిర్వహిస్తునట్లు దీని ద్వారా అత్యధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాదించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రభాకర్,మునెప్పమొదలి,విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:

క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. గుడిపాల మండలం 189 కొత్తపల్లి సచివాలయ పరిధిలో ఆదివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి గత మూడేళ్ళుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పథకాలకు అర్హులై వుండి ఎవరికైనా పథకాలు మంజూరు కాకుంటే సత్వరం మళ్ళీ దరఖాస్తు చేసుకొంటే అధికారులు పరిశీలించి మంజూరు చేస్తారన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు రోడ్లు, మురికికాలువలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, ఎంపిడిఓ ఉపేంద్ర, తహసీల్దారు బాబు రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు జనార్ధన్, సర్పంచ్ పెరిలా, ఎంపిటిసీ చిన్నమ్మ, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, చిత్తూరు రూరల్ మండల పార్టీ కన్వీనర్ త్యాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెసి హాస్పిటల్‌లో విజయవంతంగా వాస్కులర్ సర్జరీ

కుప్పంరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

కుప్పం కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఓ వ్యక్తికి వాస్కులర్ సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు డా॥ మంజునాథ్, డా॥ బాలాజీ తెలిపారు. మల్లానూరుకు చెందిన 51 ఏళ్ల వ్యక్తి గత కొంతకాలంగా కుడికాలికి రక్త సరఫరా ఆగడంతో కాళ్లు నల్లగా మారిందన్నారు. చెన్నై ఆస్ప త్రిలో మూడు నెలల తర్వాత చికిత్స చేస్తామని చెప్పగా తమ ఆస్పత్రిని ఆశ్రయించాడన్నారు. వాస్కులర్ సర్జన్, అనస్తీషియా నిపుణులు కలసి ఫియల్‌లో పాప్లిటియల్ బైపాస్ సర్జరీని నిర్వహించారన్నారు. అనంతరం కాళ్లకు రక్తం సరఫరా అవుతోందని ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

నీటి కుళాయిలకు మేకులు

- గిరిజన కాలనీలో కరవైన వసతులు - పట్టించుకోని పాలకులు

దొరవారిసత్రం, జనవరి 29 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలం కృష్ణాపురం గిరిజన కాలనీలో వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతుంటే అధికారులు, పాలకులు కన్నెత్తిచూడటం లేదు. గిరిజన కాలనీలో సుమారు 40 నుంచి 60 కుటుంబాలు ఉండగా, కనీసం వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు ముఖ్యంగా తాగునీటి పైపులకు కుళాయిలు అమర్చాల్సి ఉండగా, కుళాయిలు లేక మేకులు కొట్టి ఉన్నారు. అదేవిధంగా గ్రామంలో వేసిన సిమెంటురోడ్డుకు ఇరువైపులా మట్టి తోలిన దాఖలాల్లేవు. విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ చేతికి అందే ఎత్తులో ఉండటంతో అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు మళ్లీ తడ మండలంలో గడప గడపకు

తడ, జనవరి 29 ప్రభాతవార్త

సోమవారం నుంచి మరోసారి తడ మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుపుతున్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్య తడ మండలం భీములవారిపాలెం పంచాయతీలో ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. ఇంతకుముందు మండలంలోని తడకండ్రిగ, తడ, పూడి పంచాయతీలలో మాత్రం గడప గడపకు ప్రభుత్వం పూర్తి చేశారు. మళ్లీ మండలంలోని తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న భీములవారిపాలెం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ప్రకటన చేశారు.

నేడు బజారువీధిలో కరెంటు కోత

సూళ్లూరుపేట, జనవరి 29 ప్రభాతవార్త

సూళ్లూరుపేట పట్టణం బజారువీధిలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని సంబంధిత ఎడి ఖాదర్‌బాషా తెలిపారు. పట్టణంలోని పాండురంగస్వామి ఆలయం నుంచి గాంధీబొమ్మ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాల పనులు నిమిత్తం సరఫరా నిలిపేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు.

ఎన్‌డిసిసిబి ఛైర్మన్‌ను కలిసిన ఉప ముఖ్యమంత్రి

పెళ్లకూరు, జనవరి 29 ప్రభాతవార్త

పెళ్లకూరు మండలం చిల్లకూరులో ఎన్‌బిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని ఆయన స్వగృహంలో ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం నాయుడుపేట మండలంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వెళుతున్న ఉప ముఖ్యమంత్రి చిల్లకూరులో కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని స్వగృహంలో కలిశారు. చిల్లకూరుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కాసేపు సత్యనారాయణరెడ్డితో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి అనంతరం నాయుడుపేటకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, నాయుడుపేట ఎఎంసి వైస్ ఛైర్మన్ కట్టా బాలసుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, మట్టేపాటి చెంగయ్య, ఎల్లో మోహన్, అశోక్ తదితరులు ఉన్నారు.

తారకరత్న కోలుకోవాలంటూ పూజలు

కోట, జనవరి 29 ప్రభాతవార్త

సినీనటుడు నందమూరి తారకరత్న ఆరోగ్యం విషయమై కోట ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి సోదరుడు మధుసూదన్‌రెడ్డి కుమార్తె అలేఖ్యరెడ్డిని నందమూరి తారకరత్న వివాహం చేసుకున్నారు. ఆ మేరకు తారకరత్న, అలేఖ్యరెడ్డిలు నాలుగేళ్ల క్రితం కోటకు వచ్చి గ్రామదేవత కోటమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ క్రమంలో వారిద్దరినీ కోట ప్రజలకు, అభిమానులు పరిచయం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యం బాగుపడాలని, త్వరగా కోలుకోవాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా నెల్లూరుకు వచ్చిన సందర్భంగా తారకరత్నతో తాను మాట్లాడానని జిల్లా టిడిపి కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు

· గూడూరు, జనవరి 29 ప్రభాతవార్త

క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక ధారుడ్యం పెంపొందించుకోవచ్చని వైసీపీ సీనియర్ నాయకులు, గూడూరు మాజీ ఎంపిపి చేవూరు విజయమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గూడూరు మండలం నెర్నూరు యువత ఆధ్వర్యంలో యంగ్‌స్టార్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. నెర్నూరు, తిరుపతిగారిపల్లి జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన తిరుపతిగారిపల్లి జట్టు 10 ఓవర్లకు 83 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన నెర్నూరు జట్టు 53 పరుగులకు ఆలౌట్ అయ్యారు. తిరుపతిగారిపల్లి జట్టు విజేతగా నిలవగా, నెర్నూరు జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతకు రూ.10 వేలు, షీల్డ్‌ను చేవూరు విజయమోహన్‌రెడ్డి అందించారు. రన్నర్‌కు రూ.5 వేలు, షీల్డ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. గత 30 ఏళ్లుగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న నెర్నూరు గ్రామస్థులను అభినందించారు. యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణబాబు, దానం సురేంద్రబాబు, పెంచలరావు, నోసిన మీరయ్య, హరినాథ్, దాసరి శ్రీనివాసులు, సూరాబత్తిన సురేంద్ర,సూరబత్తినవెంకటేశ్వర్లు,నోసినకిరణ్ పాల్గొన్నారు.

అక్రమ ఇటుకబట్టీలను తొలగించాలి

కోట, జనవరి 29 ప్రభాతవార్త

కోట మండలం తిమ్మానాయుడుపాలెం పంచాయతీలోని కోట కొత్త చెరువులో అక్రమంగా ఇటుక బట్టీల వ్యాపారం కొనసాగుతోంది. దీంతో తిమ్మానాయుడుపాలెం గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ మార్గంలో కోటకు రాకపోకలు సాగించాలంటే కళ్లలో పొగ, ఇటుక బట్టీల నిప్పురవ్వలు కళ్లలో పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రనక పగలనక ఇళ్లలోకి ఇటుక బట్టీల పొగ కమ్ముకోవడంతో ఇళ్లలో ఉండలేక, బయటకు వెళ్లలేక కళ్లు మంటలు పుడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీల పొగల వలన పలురకాల వ్యాధులు సంభవిస్తున్నాయని, ఆసుపత్రులపాలు కావలసివస్తున్నదని చెప్తున్నారు. రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు

కోట, జనవరి 29 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఆదివారం చెన్నైకి చెందిన ఎక్సెల్లా కామ్ అనే బహుళజాతి సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. కంపెనీ ప్రతినిధులు వెంకట్, మనీషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంపెనీ ప్రధాన సంస్థ అమెరికాలోని వర్జీనియాలో ఉన్నట్లు తెలిపారు. వీరు మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని కళాశాలల్లో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 7.5 లక్షల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఎవరైతే 80 శాతం మార్కులు తెచ్చుకొని ఉంటారో వారు అర్హులుగా పేర్కొన్నారు. మొత్తం 135 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంపికైన వారికి టెక్నికల్ పరీక్షలు నిర్వహించారు. తదుపరి ఆన్‌లైన్‌లో టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకపత్రాలు ఇవ్వనున్నట్లు ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ ఎన్.కిషందర్ తెలిపారు.

జిల్లాలో రెండున్నర లక్షల ఈక్రాప్ నమోదు

కోట, జనవరి 29 ప్రభాతవార్త

తిరుపతి జిల్లాలో రెండున్నర లక్షల మంది రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకున్నారని తిరుపతి జిల్లా ఎడిఎ ధనంజయరెడ్డి తెలిపారు. ఆదివారం కోట మండలం వంజివాక, ఉత్తమనెల్లూరు, గూడలి, కేశవరం గ్రామాల్లోని ఆర్‌బికెలను పరిశీలించారు. రైతులు ఈకెవైసి పూర్తిస్థాయిలో చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే రెండు లక్షల 30 వేలమంది ఈ-క్రాప్ చేయించుకున్నారని తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి నిరంజన్‌కుమార్, సుచేంద్రప్రసాద్, ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

డ్రిప్ అవసరమైన రైతులు ఆర్‌బికెల్లో నమోదు

- జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:

డ్రిప్ అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి అన్నారు. జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి మరో వైస్ ఛైర్మన్ రమ్య, స్త్రీ శిశు సంక్షేమ స్థాయి సంఘ ఛైర్మన్ భారతిలతో కలిసి 3, 5, 6 జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో జడ్పీ వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, 2 వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రైతులకు ప్రతి ఏడాది రైతు భరోసా కింద 13,500 రూపాయలు, వైఎస్ఆర్ సున్నా వడ్డీని ప్రభుత్వం రైతు బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోందన్నారు. జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అందిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ స్థాయి సంఘ ఛైర్మన్, జడ్పీటిసీ భారతి మాట్లాడుతూ బాల్య వివాహాల అడ్డుకట్టకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు ఇతర శాఖలను సమన్వయం చేసుకొని కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,

ప్రజాక్షేత్రంలో అలుపెరగని అధికారి

- ఉత్తమ

ఘనంగా డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

రేణిగుంట, జనవరి 29 ప్రభాతవార్త:

పుట్టినందుకు ఏదైనా గట్టి పని చేయాలని పుట్టబోయే వాళ్లు మన పేరు చెప్పుకోవాలని రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు ఆదివారం రేణిగుంట పట్టణంలో ఘనంగా జరిగాయి. ముందుగా డాక్టర్ సిపాయి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బస్టాండ్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి అందరికి పంచారు. తరువాత దాదాపు వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ రాయలసీమలోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో రష్ ఆస్పత్రి ముందంజలో ఉందన్నారు. పేద ప్రజల కోసం వివిధ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి వారికి ఉచిత వైద్యంతో పాటు మందులు అందజేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. కార్యక్రమంలోశ్రీ గంగమ్మ గుడి నిర్వాహకుడు సోలా మల్లికార్జున్‌రెడ్డి,

కన్నన్‌రెడ్డి, అడ్వకేట్ తిరుమలరెడ్డి, సదాశివరెడ్డి, డాక్టర్ బాబు, రమణ, ఏళుమలైరెడ్డి, రష్ మేనేజర్ లక్ష్మీకాంత్, పలువురు సిపాయి అభిమానులు పాల్గొన్నారు.

శివయ్య సన్నిధిలో డిల్లీ ఇన్‌కంట్యాక్స్ కమిషనర్

శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి న్యూడిల్లీ ఇన్‌కంట్యాక్స్ కమిషనర్, ఐఆర్ఎస్ డాక్టర్ ఎం.మాధవి విచ్చేశారు. ఆమెకు ఆలయాధికారులు దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆమెకు ఆలయాధికారులు స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు.

జర్నలిస్టులు ఆరోగ్యం వైపు దృష్టి సారించాలి

-ఏసిఐ జిల్లా అధ్యక్షుడు క్రికెట్ విజయ్ పిలుపు

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 29 ప్రభాతవార్త:

నిత్యం వార్తల సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని ఏసిఐ చిత్తూరు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు క్రికెట్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ నందు 'జేశాప్' జిల్లా నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమం జరిగింది.ముందుగా 'జేశాప్' వ్యవస్థాపకుడు దివంగత నేత సోడిశెట్టి దుర్గారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఇందులో జిల్లా అధ్యక్షుడిగా పులుగోరు శ్రీనివాసులు, కార్యదర్శిగా నెల్లూరు శ్రీనివాసులు,కోశాధికారిగా మంగళం సుబ్రహ్మణ్యం,ఉపాధ్యక్షులుగా దుగ్గాని ప్రసాద్,ఎన్.ప్రసాద్,ఘట్టమనేని శ్రీనివాసులు,సంయుక్త కార్యదర్శులుగా నల్లబోతుల ప్రసాద్, భూమిరెడ్డి నరేష్‌రెడ్డి,అర్థమాల కామేష్,షేక్ రిహాన్,సభ్యులుగా ప్రతాప్,తులసీరామ్, మునికృష్ణారెడ్డి, అమర్‌నాథ్,చల్లా విజయ్‌కుమార్,మునిశేఖర్,లోకేష్,భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రికెట్ విజయ్‌కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం క్రికెట్ విజయ్ మాట్లాడుతూ కరోనా సమయంలో చాలామంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని,కొందరు అనారోగ్యం బారిన పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దీనికి కారణం నిత్యం శారీరక శ్రమ లేకపోవడమేనన్నారు.తిరుపతిలోని జర్నలిస్టులు క్రికెట్‌లో రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్స్‌గా రాణించడం ఆనందించదగ్గ విషయమన్నారు.దుర్గారావు జర్నలిస్టుల క్రికెట్‌కు అందించిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీ కళారంగ వ్యవస్థాపకుడు కొత్తపల్లి మునిరత్నం,ప్రెస్‌క్లబ్ కార్యదర్శి బాలచంద్ర,జేశాప్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నాకర్,ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్,ఉపాధ్యక్షులు రామకృష్ణంరాజు, వెంకటరెడ్డి,సలహాదారు శ్రీనాథ్‌రెడ్డి,కార్యదర్శి శివశంకరయ్య,జేశాప్ క్రికెట్ జట్టు సభ్యులు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, విజయ్,సుదర్శన్,పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

తాటిపర్తి పంచాయతీలో ఇదేం ఖర్మ కార్యక్రమం

తొట్టంబేడు, జనవరి 29 ప్రభాతవార్త

అవినీతి, అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలే బుద్దిచెప్తారని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీ నాయుడు అన్నారు.తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌లు ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి సూచనలతో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని తాటిపర్తి పంచాయతీలో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామంలో ఎవరైనా మృతిచెందితే స్మశానికి దారి లేక తెలుగుగంగ కాలువ దాటుకుని వెళ్ళాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని చిన్నపాటి బ్రిడ్జివల్లఇప్పటికి నాలుగు మృతదేహాలు కాలువలో పడిపోవడం జరిగిందన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులును వేడుకున్నా ఫలితం లేదని అంతేకాకుండా వర్షాకాలంలో గ్రామంలోని మందిరంలోకి నీళ్ళు వెళ్ళి దేవున్ని దర్శించుకునే పరిస్థితి కూడా లేదన్నారు. సిమెంటు రోడ్లు ఉన్నా వీధికాలువలు లేక ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ఎన్నికల సమయంలో వాగ్దానాలు తప్ప చేసేదేమీ లేదని కజారియా ప్యాక్టరీకి తమ పంచాయతీలోని భూములు ఇచ్చామని ఇప్పటి వరకు తమకు నష్టపరిహారం చెల్లించలేదని అడిగితే డికెటీ భూములు అని ఎక్కువగా మాట్లాడితే కేసులు బనాయిస్తామని బెదరింపులతో తమ నోళ్ళు మూయిస్తున్నారన్నారు. కనీసం ప్యాక్టరీలో భూములు ఇచ్చిన వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా స్థానికులకు ఇవ్వలేదన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆశీర్వదించాలని దీంతో సమస్యలను పరిష్కరించుకునే వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాటకొంటకమలాకర్‌నాయుడు, మాజీ సర్పంచ్ బత్తిరెడ్డి, కోగిలిశంకరయ్య, శ్రావణ్‌కుమార్, వెంకటేస్, శ్రీరాములు, సురేష్, హరి, రాధయ్య, శంకరయ్య, దేవేంద్రయ్య, కృష్ణారెడ్డి, ఈశ్వంరెడ్డి, పాపిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చంద్రగిరి, జనవరి 29 ప్రభాతవార్త:

చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(అగరాల)లో 2009 నుండి 2022 వరకు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం చోటుచేసుకున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్ మాట్లాడుతూ వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తమవంతు సహకరించాలని కోరారు. వివిధ దేశాలలో వివిధ రంగాలలో స్థిరపడిన మీరంతా ఇక్కడ సమ్మేళనం కావడం అనిర్వచనీయ అనుభూతిని కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ పి.నాగేంద్ర మాట్లాడుతూ ఎంతో బిజీగా గడిపే మీరందరూ తీరిక చేసుకుని రావడం అభినందనీయమన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలతో మధురానుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ భక్తవత్సలం, డాక్టర్ నరశింహారెడ్డి, అసోసియేషన్ కోఆర్డినేటర్ వి.రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు ప్రత్యేక మేనిఫెస్టో - గాలి భానుప్రకాష్

నగరి, జనవరి 29 ప్రభాతవార్త:

వైసీపీపాలనలో మోసపోయిన యువత కోసం ప్రత్యేక మేనిఫెస్టో తెచ్చి ఉపాధి, ఉద్యోగాలు కల్పించి వారికి మంచి భవిష్యత్ అందించేందుకే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. యువత భవిష్యత్‌ను నిర్వీర్యం చేసిన అంధకారం చేసిన వైసీపీ పాలన చరమగీతం పాడడానికి యువతఐక్యంగా కదలిరావాలని, కుప్పంలో జరుగుతున్న 3వ రోజు పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. యువతకు మేనిఫెస్టోతో పాటు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో భాగంగా ఏటా డీఎస్‌సీ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నీ భర్తీ, పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు బంగారు భవిష్యత్ కల్పిస్తామని తెలిపారు.

శివయ్య సేవలో ఎంఎల్ఏలు

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం అతిథుల తాకిడి అధికంగా ఉంది. ఆదివారం ఆలయంలో రద్దీ అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో పలువురు ఎంఎల్ ఏలు స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. తెలం గాణ రాష్ట్రం మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర రావు,రాష్ట్ర లా కార్యదర్శి, శాసనసభ్యుడు సత్యప్రభాకర్ రావులు కుటుంబసభ్య లతో వచ్చారు. వారికి ఆలయమర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఎఇఓ సతీష్‌మాలిక్ సారథ్యంలో స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికిగురుదక్షిణామూర్తిఆలయంవద్దవేదపండితులతోఆశీర్వదించారు.ఏర్పాట్లనుటెంపుల్ ఇన్సె పెక్టర్ సుదర్శనం, నాగభూషణం, హరియాదవ్‌లు పర్యవేక్షించారు.

గొల్లపల్లి గిరిజన కాలనీలో తాగునీటికి చర్యలు

పుత్తూరురూరల్, జనవరి 29 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం రామకృష్ణాపురం పంచాయతీలోని గిరిజన కాలనీలో ఆదివారం సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో తాగునీటికి చర్యలు చేపట్టారు. పైపులైను లీకేజీ కారణంగా గ్రామస్థులు ఇబ్బందులు పడుతుండడంతో మరమ్మతులు చేయించి ప్రజలకు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. మంత్రి రోజా సహకారంతో తాను సర్పంచ్‌గా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ పంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. నీటి వసతి కల్పించడంతో గిరిజన కాలనీ ప్రజలు, కసింకుప్పం వాసులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న కాలనీలో పైపులైన్ల ఏర్పాటు

పుత్తూరురూరల్, జనవరి 29 ప్రభాతవార్త:

కేబీఆర్ పురం గ్రామ పంచాయతీలో సచివాలయం వెనుక భాగం జగనన్న లే అవుట్‌లో పైపులైన్ సుమారు 120 మీటర్లు తవ్వించి వేయించారు. మంత్రి రోజా సహకారంతో పైపులైను ఏర్పాటు చేశామని సర్పంచ్ జానకి సుబ్రహ్మణ్యం తెలిపారు. అనంతరం గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తున్న సర్పంచ్‌కి, అన్నా లోకనాథంను యువతతో పాటు గ్రామస్థులు పూలమాలతో సత్కరించారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

-వైకాపా నేత కుమారస్వామిరెడ్డి

విజయపురం, జనవరి 29 ప్రభాతవార్త :

వైసిపి కార్యకర్తలకు అందుబాటులో వుంటానని మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు, వైసిపి నేత కుమారస్వామిరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన విజయపురంలో వైసిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయనను నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో రెండు రోజుల పాటు విజయపురంలో అందుబాటులో వుండి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి అధ్యక్షుడు గోపినాథ్, వైస్ ఎంపిపిలు బాలాజీ, దశరధరాజు, ఆర్బికె ఛైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణమరాజు, గోవర్ధననాయుడు, శివరాజు, శేఖర్‌రాజు, హరికృష్ణ, మురళీకృష్ణారెడ్డి, కుప్పయ్య, ప్రసన్నకుమార్, సుధాకర్‌రాజు, బాలకృష్ణమనాయుడు, హరిబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వోద్యోగులగా గుర్తించాలి : సిపిఐ

విజయపురం, జనవరి 29 ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని ఆశా వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షురాలు సుజాత, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు కోదండయ్య, జిల్లా కార్యదర్శి సలీనా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆశా కార్మికుల నాల్గో జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆశా కార్మికుల తలరాత మారలేదన్నారు. కనీస వేతనం ఇవ్వడంలో కూడా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. నగరిలో ఫిబ్రవరి 12న జరుగుతున్న నాల్గో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పరిమళ, నాయకులు షీబా, భువనేశ్వరి, ఝాన్సీ, మునిలక్ష్మి, రేవతి, అశ్విని, పుష్ప, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆమగుంటలో డెంగ్యూ జ్వరం

విజయపురం, జనవరి 29 ప్రభాతవార్త :

మండలంలోని బూచివానత్తం పంచాయతీ ఆమగుంటలో డెంగ్యూ జ్వరం కేసుల సంఖ్య అయిదుకు చేరిందని గ్రామస్తులు తెలిపారు. వారం రోజుల పాటు డెంగ్యూ జ్వరాలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని, చికిత్స కోసం తమిళనాడు, నగరి, తిరుపతికి వెళుతున్నామని తెలిపారు. గ్రామంలో ఫాగింగ్ చేసి పారిశుధ్య చర్యలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్‌స్పందిస్తూడెంగ్యూకేసులగురించిసమాచారం లేదని, వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

భక్తే భక్తులను ధార్మికత వైపు నడిపిస్తుంది! చాగంటి చరణ్

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పంచభూత లింగాల్లో ఒకటిగా విరాలజిల్లుతుంది.ఈ నేపథ్యంలో ఆదివారం చాగంటి కోటేశ్వరరావు కుమారుడు చాగంటి చరణ్ తన సహచరులతో కైలాసగిరి ప్రదక్షిణను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కంచికామకోటి 68వ పీఠాధిపతి నడిచే దేవుడు చంద్రశేఖర్ సరస్వతి పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో గిరి ప్రదక్షిణకు సంబంధించి వివరించారని ఈ సంప్రదాయాన్ని తన తండ్రి ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు 2017లో పున: ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి తాము ప్రతి ఏటా ఈ సంప్రదాయాన్ని ఆచరిస్తున్నామన్నారు. భక్తులకు భక్తి భావం నడిపిస్తుందన్నారు.గిరిప్రదక్షిణకు సంబంధించి ఏ ఏడాదికా ఏడాది ఆదరణ పెరుగుతుందన్నారు.ఇక గిరిప్రదక్షిణమార్గంలో పరిశీలిస్తే దేవస్థానం తమ పరిధిలో అభివృద్ధి గణనీయంగా ఉందన్నారు. 2017లో తాము మొదటి సారి నడిచినపుడు దారిలో ముళ్ళు,రాళ్ళు రప్పలు ఉన్నాయని అయితే నేడు చక్కటి రోడ్డు ఏర్పాటు చేసారన్నారు.దాంతో తాము చకచకా నడిచివేయగల్గినామని వివరించారు.ఈ సంప్రదాయాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ చేయాలన్నారు. అధికారుల చొరవ అద్భుతంగా ఉందని చాగంటి చరణ్ ప్రసంశించారు.

పార్టీని బలోపేతం చేసుకోండి

-ప్రజలకు చేరువగా సంక్షేమపథకాలు తీసుకెళ్ళండి

తిరుపతి,జనవరి 29ప్రభాతవార్త:

క్షేత్రస్థాయిలో బిజెపిని బలోపేతం చేసుకుంటూ, కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ప్రజలకు అమలవుతున్న పథకాల ద్వారా లబ్ధి పొందినప్రతీ పార్టీకి బలోపేతం అవుతుందన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ ప్రసంగానికి గుండాల గోపీనాథరెడ్డి, బాబు, ప్రసాద్, కల్యాణి,చంద్ర,విజయకుమార్‌రెడ్డి, ఏవన్ మస్తాన్ పాల్గొన్నారు

వీఎంపల్లిలో ఉచిత వైద్యశిబిరం

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని తుఫాన్‌సెంటర్‌లో ప్రెస్‌క్లబ్ సారథ్యంలో ఎంజిఎం కార్పొరేట్ ఆసుపత్రి సారథ్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు 300కి పైగా శిబిరంలో వైద్య పరీక్షలు చేయించారు.ఎంజిఎం వైద్యులు రోగులను పరీక్షించారు.ఉచితంగా మందులు అందించారు. ఈసందర్భంగా ఎంజిఎం నిర్వాహకులు గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ సేవలు అభినందనీయం అన్నారు. తాము ప్రెస్‌క్లబ్‌కు సహకారిస్తామన్నారు.మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పేదలకు ఉచితంగా నవలందిస్తున్నట్లువివరించారు.ఈశిబిరాన్ని అధ్యక్షులుకామేష్,కార్యదర్శి చంద్రమౌళి, విసి వెంకటయ్య పలువురు ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వైద్య సేవలందించే మహానుభావుడు సిపాయి

-ఘనంగా సిపాయి పుట్టినరోజు వేడుకలు

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కాకుండా కడప,నెల్లూరుజిల్లాలో నిరుపేదలకు వైద్యసేవలందించిన మహానుభావుడు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అని పలువురు అభినందించారు.ఆదివారం తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం జన్మదిన సందర్భంగా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన్ను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి కేక్‌కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, దశరధాచారి, మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకమ్మ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, తిరుపతి పార్లమెంటు తెలుగుమహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, రైతు

సంఘం నాయకులు ప్రకాష్‌నాయుడు, నాయకులు డిల్లీబాబు, మునిరాజయాదవ్, కాసరం రమేష్, వజ్రంకిషోర్, ప్రసాద్‌నాయుడు, కెవి.ప్రతాప్, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక పెండ్లిమండపం వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గ వన్నెకుల క్షత్రియుల సంఘం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు.పెండ్లి మండపం వద్ద అన్నదానం కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంఘం పెద్దలు రత్నంరెడ్డి, బుజ్జిరెడ్డి, మధురెడ్డి, మురళీరెడ్డి, నాధమునిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, కల్లిపూడి పెరుమాలరెడ్డి, తిరుమలరెడ్డి, హరీష్‌రెడ్డి, న్యాయవాదులు మాడుపూరు ప్రసాద్‌నాయుడు, లక్ష్మిపతిరెడ్డి, గరికపాటిరమేష్‌బాబు, కంటా ఉదయ్‌కుమార్, గరికపాటి సుధాకర్‌బాబు, చింతామణి యానాది, చంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పేడులో యువనేస్తం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షుడు మునిశేఖర్ ఆయనకు స్వాగతం పలికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తిరుపతి డివిజన్

విశాఖ శారద ఆశ్రమ పీఠాధిపతికి శివరాత్రి ఆహ్వాన పత్రిక

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చేనెల 13వ తేది నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. శివరాత్రికి ఆహ్వాన పత్రికలను ఆదివారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆవిష్కరించారు.వెంటనే మొదటి ఆహ్వాన పత్రికను విశాఖ శారద పీఠం అధిపతికి అందించుటకు ఇఒ విశాఖకు చేరుకున్నారు. స్వామికి మొదటి ఆహ్వాన పత్రికను ఇఒ అందజేసారు. అలాగే ఆలయం నుంచి తీర్థ ప్రసాదాలు అందించారు.ఆశ్రమంలో ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామికి ఇకూడా ఆహ్వాన పత్రికలను అందించారు.ఈ సందర్భంగా స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఎత్తున భక్తులు కదలి వస్తారు. కాబట్టి జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు.వచ్చినభక్తులుసంతృప్తిగాదర్శనంచేసుకునేవిధంగాఏర్పాట్లు చేయాలని స్వామి సూచించారు.

ప్రపంచంలోనే ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రధాని మోడీ!

-బిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు వినోద్ రాథోడ్

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 29 ప్రభాతవార్త:

ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ,జనాకర్షణ, లక్ష్యసిద్ధి, దేశభక్తి కలిగిన మహోన్నత వ్యక్తి మన దేశ ప్రధానినరేంద్రమోడీఅనిభారత్‌యువజన సమాఖ్య (బిజెఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బి.వినోద్ రాథోడ్ కొనియాడారు.ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి వన్నె తెచ్చేలా 'వందే భారత్' సూపర్ ఫాస్ట్ రైలును సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.ముఖ్యంగా ప్రపంచ దేశాలు మనవైపు చూసేలా దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప ప్రధాని మోడీ అన్నారు.ఇక రాష్ట్ర విషయానికొస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సి,ఎస్టీ సబ్ ప్లాన్‌ను 10 సం॥లు పొడిగించడం ఆనందించదగ్గ విషయమన్నారు.గతంలో వృద్ధులు,వితంతువులు పెన్షన్ కోసం చాలా దూరం రావాల్సి వచ్చేది. అయితే నేడు జగన్ ప్రభుత్వంలో వారి ఇంటికే వాలంటీర్ల ద్వారా చేర్చడం అద్భుతమన్నారు. ఈ సమావేశంలోసాయిరాం,అజయ్, బాలాజి,రాజానాయక్,బాలకృష్ణ,మనోజ్,సాయివెంకట్,తదితరులుపాల్గొన్నారు.

జెసిఐ వార్షికోత్సవంలో

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం

తిరుపతి,జనవరి 29ప్రభాతవార్త:

జెసిఐ మూడవవార్షికోత్సవం సందర్భంగా పద్మకళాక్షేత్ర డ్యాన్స్ స్టూడెంట్స్ చిన్నారుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జెసిఐ అధ్యక్షురాలు గౌతమి, కార్యదర్శి శ్రీదేవి, కోశాధికారి కీర్తి నృత్యప్రదర్శన చేసిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు.

అధికారులు స్పందించరు..అందుకే తామే స్పందించాం.!

-దయనేడులో జనసేన శ్రమదానం

తొట్టంబేడు, జనవరి 29 ప్రభాతవార్త

ప్రజలసమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోరు. ఐదేళ్ళకోమారు వచ్చే ఓట్లకోసం గ్రామీణ ప్రాంతాలకు వస్తుంటారు. ఎన్నో సమస్యలతో గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు లేక ఇబ్బందుల పడుతున్న విషయం విదితమే. ఈనేపథ్యంలో గడపగడపకు ఎంఎల్ఏ పర్యటించినా సమస్యలు పట్టించుకోవడం లేదని జనసేన నాయకురాలు మండిపడ్డారు. దీంతో ఆదివారం మండలంలోని దయనేడు గ్రామానికి బస్సు సౌకర్యం లేదని గ్రామస్తులు జనసేన పార్టీ దృష్టికి 'నా నియోజకవర్గం' కార్యక్రమంలో భాగంగా పర్యటించినపుడు సమస్యలను గుర్తించారు. గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడం, బస్సు సౌకర్యాన్ని నిలిపివేయడం తెలుసుకున్న జనసైనికులు సమస్యలను జిల్లా కలెక్టర్, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందించకపోవడంతో జనసైనికులు ఆదివారం శ్రమదానం చేసి కలవగుంట నుంచి దయనేడుకు వెళ్ళే రెండు కి.మీ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చి బాగుచేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత స్వయంగా గుంతలను పూడ్చివేయడంతోపాటు ఆమెకు జనసైనికులు సహకరించారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చె

ఎమ్మెల్యే ఆనం కటౌట్ దగ్ధం

వెంకటగిరి, జనవరి 29, ప్రభాతవార్త:
వెంకటగిరి క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి కటౌట్‌ను శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. క్రాస్‌రోడ్డు వద్ద దాదాపు 20 అడుగుల కటౌట్‌ను కౌన్సిలర్ మోడల్ జానకిరామ్ ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా వైసీపీ నాయకుల మధ్య వర్గ విబేధాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే ఆనం వ్యతిరేక వర్గం వారు ఈ కటౌట్‌ను దగ్ధం చేసి ఉంటారని పలువురు భావిస్తున్నారు. వెంకటగిరి వైసీపీలో రాజకీయ విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కటౌట్‌ను దగ్ధం చేశారని కౌన్సిలర్ జానకిరామయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జిలానీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జడ్పీ ఛైర్మన్

చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:
విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాల సభ్యులకు సాంఘీక భద్రతా పథకం కింద శనివారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ముగ్గురికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. టైపిస్టులుగా భార్గవి, కె.సుష్మాకిర్తీలకు నియామక పత్రాలు అందించగా

ఐరాల మండల ఎంపిడిఓ కార్యాల అటెండర్‌గా కె.కృష్ణప్రసాద్‌ను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటిసీలు నంగా పద్మావతి, ధిల్లీరాణి, అన్బుగలన్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండపై తరగని భక్తుల రద్దీ

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 29 ప్రభాతవార్త
శక్తిక్షేత్రం బోయకొండ ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కొండ దినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేకాభిషేకం, అలంకరణగావించారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలిరావడంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. ఆలయ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్రమౌళి, అధికార, అర్చక, సిబ్బంది యాత్రీకులకు సేవలందించారు.

పి.వి.పురంలో రంకేసిన కోడెగిత్తలు
పట్టీల కోసం యువకుల కుస్తీ

రామచంద్రాపురం, జనవరి 29 ప్రభాతవార్త:
పశువుల పండగను పురస్కరించుకుని పి.వి.పురంలో ఆదివారం కోడెగిత్తలు రంకేశాయి. పశువుల కొమ్ములకు రైతులు కట్టిన పట్టీల కోసం యువకులు కుస్తీ పడ్డారు. ఉదయం పశువుల యజమానులు తమ పశువులను శుభ్రంగా శుద్ధిచేసి వాటి కొమ్ములకు రంగులద్దారు. కొయ్యచెక్కతో తయారు చేసిన పట్టీలకు రంగు కాగితాలు, సినీ, రాజకీయ, వివిధ దేవతా మూర్తుల చిత్రలను అతికించి కొమ్ములకు కట్టారు. అనంతరం భాణాసంచా పేల్చుతూ, డప్పులతో బెదిరిస్తూ యువకుల మధ్యకు పశువులను విడిచిపెట్టారు. యువకులు పట్టీలను సొంతం చేసుకోవడానికి పోటీపడ్డారు. ఈ క్రమంలో పలువురికి స్వల్పగాయాలయ్యాయి.

కల్యాణ వెంకన్న సేవలో..
శ్రీయదుగిరి యతిరాజ రామానుజ జీయర్ స్వామి

చంద్రగిరి, జనవరి 29 ప్రభాతవార్త:
శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం 41వ పీఠాధిపతి శ్రీయదుగిరి యతిరాజ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. ఆయన వెంట శ్రీయదుగిరి యతిరాజ మఠం మెలుకోటే, శిష్య బృందం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ టి.వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి ఆశీస్సులతో
ప్రజలు సంతోషంగా వుండాలి

తిరుమల,జనవరి 29 ప్రభాతవార్తప్రతినిధి:
శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో జిల్లాప్రజలు సంతోషంగా వుండాలని,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆకాంక్షించారు. రథసప్తమి సప్తవాహనసేవలు విజయవంతంగా ముగియడంతో ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి కలెక్టర్ వివిపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వైకాపాను ఇంటికి పంపేందుకే పాదయాత్ర : నారా లోకేష్

రామకుప్పం, జనవరి 29 ప్రభాతవార్త
అధికార వైకాపాను ఇంటికి పంపేందుకే యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదివారం కర్ణాటకలోని రాజుపేటరోడ్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2019లో తెదేపా అధికారం కోల్పోయాక తనపై 17 కేసులు నమోదు చేశారన్నారు. ఎస్సీ,ఎస్టీ, హత్యాయత్నం కేసులు నమోదైనాయని, తనది నేరచరిత్ర కాదన్నారు. 16 నెలలు జైలులో ఉండి నేర చరిత్ర కలిగిన సిఎం జాదూరెడ్డి తెలుగుదేశం నేతలు, కార్యకర్తలను జైళ్లకు పంపేలా కేసులు నమోదు చేయిస్తున్నారని విమర్శించారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. జిల్లాలోని అమర్‌రాజా సంస్థను ఇతర రాష్ట్రానికి తరిమేశారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయంకు గండికొట్టారన్నారు. పదివేలమందికి ఉపాధి లేకుండా పోయిందన్నారు. పొరుగు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు నిరుద్యోగ యువతీయువకులు వెళ్తున్నా సొంతగడ్డలోనే ఉండేలా ఉద్యోగాలు చేసేలా తాను పోరాటం

చేస్తానన్నారు. యువగళం జనగళమని సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా తొక్కుకుంటూ వెళ్తామని పేర్కొన్నారు. ఇటీవల జిఓ నెం 1 తెచ్చి ప్రజల సమస్యలను ప్రశ్నించకుండా రోడ్లపై సమావేశాలు పెట్టకుండా అడ్డుకుంటున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రామకుప్పం మండలంలో ఏనుగుల సమస్య అధికంగా ఉందని, పంటలు ధ్వంసం చేస్తున్నా నష్టపరిహారం రైతులకు అందించడం లేదన్నారు. గతంలో మాజీ సిఎం చంద్రబాబునాయుడు అటవీపరిధిలో ట్రెంచ్‌లు నిర్మించి పంటనష్టం అందించారన్నారు. హంద్రీ-నీవా కాలువ పనులు 90శాతం పూర్తయినా పదిశాతం పనులు పూర్తి చేయకుండా మూడు నెలల్లో నీళ్లు ఇస్తామని చెప్పడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెల్లిగానివల్లి గ్రామంలో పట్టుపరిశ్రమ, పాడి పరిశ్రమ రైతులు, ఉద్యానవన రైతుల ముఖాముఖిలో మాట్లాడారు. తమ ప్రభుత్వం వస్తే రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. కాగా జై బాలయ్య అ ంటూ అభిమానులు నినాదాలు చేయగా మీకు జై బాలయ్య నాకు ముద్దుల మావయ్య అని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

వారపుసంతలో వ్యాపారులతో లోకేష్ మాటామంతీ !!

శాంతిపురం, జనవరి 29 ప్రభాతవార్త
యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం నారా లోకేష్ బడుగుమాకులపల్లి వారపు సంతలో ప్రజలు, దుకాణదారులతో మాట్లాడారు. వ్యాపారాలు, ధరలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నిత్యావసరాల ధరలు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయని ప్రజలు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. సంత నిర్వహణకు స్థలం లేదని పేర్కొన్నారు. మూడు చక్రాల వాహనం కావాలని దివ్యాంగుడు నాగరాజు లోకేష్‌ను కోరగా నాలుగు రోజుల్లో పంపుతానని లోకేష్ హామీ ఇచ్చారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో వచ్చాక కనీసం తాగునీరు ఇవ్వలేని చెత్త ప్రభుత్వం వైకాపాది అన్నారు. ఎన్టీఆర్ సుజల ప్లాంట్లను మూసేశారన్నారు. కనీసం బస్టాండు పాడైతే తిరిగి నిర్మించే దిక్కు లేదన్నారు. తాము అధికారంలో రాగానే సంత నిర్వహణకు స్థలం కేటాయిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్సీ కి దోచుకోవడం తప్ప అభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు.

ఏకం ఆలయంలో అమ్మ భగవాన్ దర్శనం
-హాజరైన భక్తజన సందోహం

అమ్మభగవాన్‌ల దర్శనంతో ఆధ్యాతికతలో భక్తులు

శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త
ఏకం ఆలయంలో అవతారమూర్తులు అమ్మభగవాన్ దర్శనంకు ఆదివారం వివిధ రాష్ట్రాల నుంచి 35వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఈమేరకు ఉత్తర భారతదేశం నుంచి ప్రత్యేకరైల్లో గుజరాత్, మహారాష్ట్ర, గోవా నుంచి తరలివచ్చిన వరదయ్యపాళెం మండలం బత్తలవల్లంలోని ఏకం ఆలయం అశేష భక్తులతో నిండిపోయింది. దీంతో అమ్మభగవాన్ దర్శనంతో భక్తిపారవశ్యంతో భక్తులు మునిగిపోయారు. వరదయ్యపాళెం మండలం బత్తలవల్లంలోని ఏకం ఆలయంలో ఆదివారం కలియుగ ప్రత్యక్ష దైవస్వరూపులు అవతారమూర్తులైన అమ్మ భగవాన్ దర్శనంకు స్థానికులకు సైతం తరలివచ్చారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఏకం ట్రస్టు నిర్వాహకులు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా శ్రీసిటీ డివిస్పి జగదీష్‌నాయక్, సిఐ శ్రీనివాసులు వరదయ్యపాళెం ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, ఎఎస్ఐలు షణ్ముగం, పొన్నుస్వామిల ఆధ్వర్యంలో మహిళా పోలీసు సిబ్బంది బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏకం కార్యనిర్వాహకులు లోకా పౌండేషన్ నిర్వాహకులు కృష్ణాజీ, ఆచార్య ఆనందగిరీజీ, లోక పౌండేషన్ ఉపాధ్యక్షులు లోకేషిదాసాజీ, సునీల్, ఉమాపతి, రుద్ర, శ్రీరామమూర్తి, దాసాజి రమేష్‌దాసాజిలు ఏర్పాట్లును పర్యవేక్షించారు.

ప్రముఖులతో సాంస్కృతిక కార్యక్రమాలు
అర్జున్, సాయికుమార్‌తో సంప్రదింపులు?

శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత అధ్భుతంగా విఐపిలతో నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు ప్రయత్నిస్తున్నారు. విఐపి బాధ్యతను ఇఒ సాగర్‌బాబు స్వతహాగా పర్యవేక్షిస్తున్నారు. ఇక కార్యక్రమాల కూర్పును రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోలసామి స్వర్ణమూర్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో గతంలో ఆతను పలు సంవత్సరాలు దేశ నలుమూలల నుంచి ముఖ్య కళాకారుల్ని ఆహ్వానించి వేదికను ఆకట్టుకున్నారు.ఈ ఏడాది పలువురు దేశ స్థాయి కళాకారుల్ని ఆహ్వానించుటకు భక్తులను ఆకట్టుకునే కార్యక్రమాలు నిర్వహణకు కసరత్తు చేస్తున్నారు. కార్యక్రమాల రూపకల్పనలో ఆచి తూచి కొత్తకళాకారులకు అవకాశం కల్పించుటకు ప్రయత్నిస్తున్నారు. వచ్చే నెల 13వ తేది సాంస్కృతిక కార్యక్రమాల వేదిక ప్రారంభం జ్యోతి ప్రజ్వాలనకు ' సినీ నటుడు అర్జున్, సాయికుమార్‌ల'ను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. ప్రతిరోజూ ఇఒ సాగర్‌బాబు తన సహచరులు, చర్చిస్తూ ఎప్పటికప్పుడు ప్రముఖులతో చర్చిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. కాగా ఇప్పటి వరకు అధికారులు సంప్రదించిన కళాకారుల్లో గాయకులు కార్తీకేయన్‌తో ఒకరోజు కార్యక్రమాల్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.అలాగే ఇప్పటి వరకు సుమారు 400 దరఖాస్తులు వచ్చినట్లు తెలిసింది. కాగా భాగవద్గీత ప్రచార కర్త గంగాధర శాస్త్రి, వర్థమాన సినీ హిరోయిన్,నృత్య కళాకారిణి మహతి భిక్ష, అలాగే మాండలిన్ చక్రవర్తి సురేష్ పత్రి, ఫ్యూజన్ కాలైమామణి,ప్రవచన కర్త మేడసాని మోహన్‌చాగంటి కోటేశ్వరరావు ఆశ్రమ మీఠాధిపతులు హాజరు కానున్నారు. సాంస్కృతిక వేదికను మాస్తూనే ఆకట్టుకునే విధంగా ప్రతిఏడాది పర్యవేక్షించే పోలసామి స్వర్ణమూర్తి పర్యవేకిస్తున్నారు. ఇప్పటికే సాంస్కృతిక కార్యక్రమాలకు 400 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.

కాలుతున్న కైలాసగిరులు:

శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి కైలాసగిరి కాలనీ సమీపంలోని కైలాసగిరుల్లో ఎముకలు కొరికే చలిలో కొండల్లో మంటలు ఎగిసిపటటంతో పలు విమర్శలు వినబడుతున్నాయి. ఆదివారం కొండల్లో మంటలు ఎగిసిపడుతున్నాయి. మంచు కాలంలో ఎలా మంటలు వస్తాయని ఈ స్థలాన్ని ఎవరో కబ్జా చేయటానికి పథకం ప్రకారం మంట బెట్టారని విమర్శిస్తున్నారు. గతంలో కూడా ఇలాగే జరిగింది. అయితే దేవస్థానంకు అనుబంధంగా ఉన్న కైలాసగిరుల్లో లెక్కకు మించి సిబ్బంది ఉన్నారు. హరితాభివృద్ధి పథకంలో పని చేస్తున్న సిబ్బంది ఎవరైనా ఆలయంలోని పిఆర్ఓ కార్యాలయం వద్ద డ్యూటీలు కోరుతున్నారు.

పలమనేరులో ప్రణాళికాబద్ధంగా పాదయాత్ర ఏర్పాట్లు
మాజీ మంత్రి అమరనాథరెడ్డి

పనులను పరిశీలిస్తున్న దృశ్యం

పలమనేరు,జనవరి 29,ప్రభాతవార్త:
పలమనేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రకు మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లును చేపడుతున్నారు. ఇప్పటికే పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట, బైరెడ్డిపల్లె, పలమనేరులో పాదయాత్రకు ఏర్పాట్లను చేపడుతున్నారు. ఆదివారం మండలంలోని కేటిల్‌ఫామ్ వద్ద యువగళం పాద్రయాత్రకు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ నెల 30న పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట మండలం చేరుకోనున్న ఆయన ఈ నెల 31న బైరెడ్డిపల్లె మండలం,పిబ్రవరి 1న పలమనేరు రూరల్,పిబ్రవరి 2న పలమనేరు పట్టణంలో ఆయన పాదయాత్ర కొనసాగనుంది. దీంతో ఇప్పటికే మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాదయాత్రకు ఏర్పాటు చేపడుతున్నారు.

రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి ఎన్.జి.టి. ఆదేశాలు
కలెక్టర్ వెంకటరమణా రెడ్డి

చంద్రగిరి, జనవరి 29 ప్రభాతవార్త:
శ్రీనివాస మంగాపురం-శ్రీవారిమెట్టు మార్గంలోని రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలో రైల్వే

విభాగానికి అవసరమైన సహకారం అందించాలని ఎన్.జి.టి నుండి జిల్లా కలెక్టర్‌కు సమాచారం వచ్చింది. శ్రీవారిమెట్టు మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా అనేక చెట్లు తొలగించాల్సి వస్తుందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు అందడంతో ఈ మేరకు ఎన్.జి.టి. నుండి ఆదేశాలు అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి ఆదివారం ఇక్కడికి చేరుకున్నారు. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం ఈ మార్గంలో నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జి నిర్మాణంతో చెట్లు ఎక్కడి నుండి ఎక్కడి వరకు తొలగించాల్సివుంటుందనే అంశాన్ని రెవెన్యూ, రైల్వే విభాగాల అధికారులతో కలసి పరిశీలించారు. రైల్వే విభాగానికి చెందిన భూమిలో బ్రిడ్జిని నిర్మిస్తున్నందున ఇక్కడ తొలగించే చెట్లకు ప్రత్యామ్నాయంగా ఒక చెట్టుకు బదులు పది చెట్లు నాటడంతో పాటు సంరక్షించాల్సిన బాధ్యతను రైల్వే శాఖకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కనకనరసారెడ్డి, తహశీల్దార్ శిరీషా, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మోహన్ రెడ్డి, సర్వేయర్ పురుషోత్తం రెడ్డి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

గంగమ్మ పున:ప్రతిష్టకు 112 దక్షిణావృత శంఖములు
-త్వరలో 3వేల శంఖాలు, లక్షరుద్రాక్షలు విరాళం

తిరుపతి, జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:
తిరుపతినగరగ్రామదేవతగా విరా జిల్లుతున్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పున: నిర్మాణపనుల్లో గంగమ్మతల్లి పున: ప్రతిష్టకు సంబంధించి అవసరమైన 112 దక్షిణావృత శంఖములు సికిం ద్రాబాద్‌కు చెందిన దాతవిరాళంగా అందించారు. అమ్మవారి ఆలయం మహాకుంభాభిషేకము కోసం ఈ శంఖములు అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఆదివారం ఉదయం గంగమ్మ ఆలయంలో జరుగుతున్న ఆలయపున:నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే భూమన

కరుణాకర్‌రెడ్డి, నగర మేయర్ డాక్టర్ ఆర్.శిరీష, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్యతో కలసి పరిశీలించారు. అంతేగాక దక్షిణాఫ్రికా నుంచి, నేపాల్ నుండి రుద్రాక్షలు గర్భగుడిలో ప్రత్యేక అలంకరణకోసం దాతలుఅందించనున్నారని ఇఒ మునికృష్ణయ్య తెలిపారు.

సత్యవేడులో భర్తీకి నోచుకోని టెక్నీషియన్ పోస్ట్

సత్యవేడు, జనవరి 29, ప్రభాతవార్త:
సత్యవేడు ప్రభుత్వాసుపత్రికి సంబంధించి తిష్టవేసిన అనేక సమస్యలపై ఏకంగా రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రికి వినతులు సమర్పించినా స్పందన లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం ఇటీవల మంత్రి విడుదల రజనీకి అనేక సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. దాంతో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎదురుచూసిన సత్యవేడు నియోజకవర్గ వాసులుకు నిరాశే మిగిలింది. ప్రస్తుతం సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీసిటీ, ఇతర పరిశ్రమల ప్రతినిధులు కరోనా సమయంలో ఈసిజీ మిషన్ వితరణగా ఇచ్చారు. అంతకుమునుపు ప్రభుత్వం కూడా ఒకొత్త ఈసిజీ మిషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎక్స్‌రే మిషన్‌లు కూడా ఉన్నాయి. అయితే వీటిని వాడేందుకు టెక్నీషియన్ లేకపోవడంతో మిషన్‌లు తుప్పు పడుతున్నాయి. ఇక్కడ ఉన్న టెక్నీషియన్‌ను బదిలి చేయడంతో సమస్య వచ్చింది. దాంతోపాటు గైనకాలజిస్ట్ పోస్ట్ కూడా ఖాళీగా ఉంది. తదితర సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం విన్నవించారు. అయినా ఇంతరవకూ టెక్నీషియన్‌ను నియమించ లేదు. ప్రస్తుతం ఈసిజీ తీసుకోవాలన్నా పేదలు ప్రయివేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తుంది.

-ఎమ్మెల్యేకు తెలియకుండానే..అంతా "జిల్లా అధికారుల మాయ"

చిన్న చిన్న కాంట్రాక్ట్ పోస్టేలు స్థానికులకు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాల్సి ఉంది. అయితే జిల్లా వైద్యాధికారులు తిరుపతి, పుత్తూరు, శ్రీకాళహస్తి తదితర ప్రాంతాలనుంచి స్థానికేతరులను కాంట్రాక్ట్ పద్ధతిలో ఇక్కడకు నియమించి పంపిస్తున్నారు. పరిపాలనా విభాగంలో భాగంగా కొందరినీ, నర్సు పోస్టేలను కనీసం ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండానే జిల్లా అధికారులు నియమించి పంపడం పలు విమర్శలకు తావిస్తుంది. కొత్తగా వచ్చిన వారిని, ఇక్కడ నుంచి బదిలీపై వెళ్ళే వారికి ఆగమేఘాలపై రిలీవ్, జాయినింగ్ చేసుకునే ఇక్కడి ప్రధాన వైద్యాధికారి కూడా ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా అంతా గోప్యంగా ఉంచడం వల్లే ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదని బాటులోకి తీసుకురాలేకపోతున్నారని స్థానికులు, రోగులు గగ్గోలు పెడుతున్నారు.

ఫోటోరైటప్ : 1: టెక్నీషియన్ లేకపోవడంతో ఖాలీగా ఉన్న ఎక్స్‌రే,ఈసిజీ గది

స్పందనకు స్పందించని రెవెన్యూ

కబ్జా కోరల్లో కోట్లు విలువైన ప్రభుత్వ భూమి

తిరుపతిరూరల్, జనవరి29 ప్రభాతవార్త:
తిరుపతిరూరల్ మండలంలో కోట్లు విలువ చేసే ఖరీదైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతున్నాయి. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను పరిరక్షించాలని స్థానికులు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. మండల పరిధిలో వున్న వంకలు, వాగులు, స్వర్ణముఖి నదిపరివాహక భూములు, డికెటి, అనాధీనం, కాల్వపోరంబోకు, వంకపోరంబోకు,కశం గడ్డలు తదితర భూములు రోజురోజుకు కనుమరుగైతున్నాయి. తిరుపతిరూరల్ మండలం చిగురువాడ ఉత్తరపు కండ్రిగలో కోట్లు విలువ చేసే ఖరీదైన అనాధీనం భూమిని స్వాహా చేయడానికి ప్రయత్నాలు పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. చిగురువాడ పంచాయతీ పరిధిలో 2010లో 18.65 ఎకరాలలో శ్రీనిలయ తుడా అప్రూకల్ అవుట్‌ను ఏర్పాటు చేసారు. శ్రీనిలయ లే అవుట్‌లో ప్రవేట్ భూములతో పాటు, ప్రభుత్వ భూముల చుట్టూ ప్రహారీ ఏర్పాటు రెవెన్యూ కన్నుపడకుండా కట్టుదిట్టం చేసారు. లే అవుట్ లోపల ఉన్న కాల్వ, అనాధీనం భూముల ఆక్రమణ,

భూ కబ్జా బయటకు తెలియరాదనే ప్రహారి గోడను ఏర్పాటు చేసారు. శ్రీనిలయ లే అవుట్‌లో ఏమి జరుగుతున్నా బయట వ్యక్తులకు తెలియకూడదనే పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శ్రీనిలయలో కోట్లు రుపాయాలు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమించి ఇళ్లు నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోలేదనే స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ లే అవుట్‌లో సర్వే నెంబర్ 138-1లో 1.94 ఎకరాలు కాల్వ, 139-1,2లలో 2.83 ఎకరాలు కాల్వ పోరంబోకు స్థలాలు ఉన్నట్లు సమాచారం. ఈ భూములను పరిరక్షించాలని స్థానిక ప్రజాప్రతినిధి, స్థానికులు కలెక్టరేట్ జరిగే స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసారు. కానీ స్పందన ఫిర్యాదును కూడా రెవెన్యూ సిబ్బంది చలించలేదని విమర్శలు వస్తున్నాయి. శ్రీనిలయ లే అవుట్‌లో ఉన్న ప్రభుత్వ భూమి గుర్తించి, ప్రజా అవసరాలకు వినియోగించాలని చిగురువాడ గ్రామ సర్పంచ్ రెవెన్యూ అధికారిన స్పందన మాత్రం కరువైంది. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.